ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA
APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 48 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి మంగళవారం 17 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

### తీవ్ర ఉత్కంఠ మధ్య
## రాజ్యసభ ఎన్నికలు

- 37 స్థానాల్లో 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక
- హరియాణాలో 2 స్థానాలకు ముగ్గురి పోటీ
- బిహార్‌లో 4 స్థానాలకు ఓటింగ్
- ఒడిశాలో 4 స్థానాలకు 5 అభ్యర్థుల మధ్య పోటీ
- మిగిలిన 11 స్థానాలకు ఓటింగ్
- ఏకగ్రీవంగా గెలిచిన 26 మందిలో ఏడు స్థానాలు సాధించిన బీజేపీ
- తృణమూల్ కాంగ్రెస్ నుంచి నలుగురు అభ్యర్థులు, డీఎంకే నుంచి ముగ్గురు అభ్యర్థులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక
- క్రాస్ ఓటింగ్ భయంతో తీవ్ర




**ఉత్కంఠ మధ్య ఎన్నికలు**

దేశంలోని 10 రాష్ట్రాల్లో 37 స్థానాలను భర్తీ చేయడానికి సోమవారం రాజ్యసభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓట్ల లెక్కింపు సాయంత్రం 5 గంటలకు జరగనుంది. మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసోం, బిహార్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పదవీ విరమణ చేస్తున్న 37 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది. ఇప్పటికే 37 స్థానాల్లో 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

### మార్చి 20న
## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

- ఈ నెల 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- మార్చి 20న రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తెలంగాణ ప్రభుత్వం
- పండుగల కారణంగా మధ్యలో సభకు సెలవులు
- ఆదివారం కూడా సభ నిర్వహించే యోచన

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల నిర్వహణపై అసెంబ్లీ స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశం ముగిసింది.



ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం, బడ్జెట్ సమావేశాలను ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రజా సమస్యలు , కొత్త బడ్జెట్ ప్రతిపాదనలపై ఈ సమావేశాల్లో సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రభుత్వం ఈ నెల 20వ తేదీన అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది.

## మరోసారి మమతా వర్సెస్ సువేందు..!

- బీజేపీ తొలి జాబితా విడుదల..!
- వెస్ట్ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీల ఎన్నికల కోసం షెడ్యూల్ ప్రకటించిన
- షెడ్యూల్ విడదల కావడంతోనే మొదలైన ఎన్నికల వేడి
- రెండు స్థానాలలో పోటీచేయనున్న సువేందు అధికారి



## కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం.. !

- పదో తరగతి మార్కుల ఆధారంగా ఒకొక్కరికీ రూ.2500..
- విద్యార్థులకు స్కూటర్ పంపిణీ ప్రతిపాదన..
- 10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ పథకం..
- దివ్యాంగులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసే యోచనలో విద్యాశాఖ..

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. విద్యార్థుల చదువులకు రవాణా ఇబ్బందులు అడ్డుకాకూడదని, అలాగే ప్రతిభ గల విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో విద్యాశాఖ రెండు సరికొత్త పథకాలపై కసరత్తు చేస్తోంది. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే.. వచ్చే విద్యా సంవత్సరం నుండి వేల సంఖ్యలో విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం విద్యాశాఖ ఒక వినూత్న ప్రతిపాదనను సిద్ధం చేసింది. ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన లేదా శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగ (ఐఱఖిఎశ్రీవఉ) విద్యార్థులకు, అలాగే ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. వీరికి ప్రత్యేకంగా రూపొందించిన స్కూటర్లను పంపిణీ చేయడం ద్వారా వారు కళాశాలకు సులభంగా చేరుకోవడానికి అవకాశం ఉంటుంది. వీటితో పాటు మెరిట్ సాధించిన విద్యార్థులకు కూడా ఈ స్కూటర్లను అందజేసే ఆలోచనలో విద్యాశాఖ ఉంది.



## ఇబ్బందుల్లో దేశీయ జీపీఎస్ వ్యవస్థ "నావిక్"..

- శాటిలైట్లలోని "అటామిక్ గడియారాలు" విఫలం..
- ప్రస్తుతం 11 శాటిలైట్లలో వర్కింగ్ మోడ్‌లో ఉన్నవి మూడే..
- కార్గిల్ యుద్ధం తర్వాత సొంత నావిగేషన్ ఆలోచన
- సెకండ్ జనరేషన్ శాటిలైట్స్ కూడా విఫలం
- అమెరికా, చైనాలకు దూరంగా భారత్



# స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు.

"పొట్టి శ్రీరాములు ఎన్నో సామాజిక ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఆయన పనిచేశారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించాం. దీని నిర్మాణానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రాజధానిలో అమరజీవి విగ్రహం నిర్మాణం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగుజాతి గుర్తుపెట్టుకోవాలి" : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా జల్‌జీవన్ మిషన్ పనులకు 'అమరజీవి జలధార' పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి . పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటైంది : ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

స్వార్థం లేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ' నా దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే.. రోడ్డుపైనే చేస్తానని అమరజీవి ప్రకటించారు' అని అన్నారు. త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు అని చెప్పారు. " ఆంధ్ర రాష్ట్రం రూపంలో పొట్టి శ్రీరాములు జీవించే ఉన్నారు. అమరావతిలోని అమరజీవి విగ్రహం తెలుగువాళ్లను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్తుంది. తెలుగువాళ్లమని గర్వంగా చెప్పుకొంటున్నామంటే దానికి కారణం ఆయనే" నారా లోకేశ్

- పొట్టి శ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు.. అందరివాడు.
- 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు.
- పొట్టి శ్రీరాములు భారీ విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ అని పేరు పెట్టారు.
- స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ఉంది.. స్టాట్యూ ఆఫ్ యూనిటీ ఉంది.. ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉంది.
- పొట్టి శ్రీరాములు మెమోరియల్ పార్కులో ఆరు నెలల్లో మొదటి దశ పూర్తి అయింది.
- పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి... ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి.
- తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు.
- అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడింది.
- 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారింది.




## ట్రంప్ చైనా టూర్‌పై సందిగ్ధం

- అమెరికా ప్రభుత్వ వర్గాల నుంచి కీలక సంకేతాలు
- ఏప్రిల్‌లో చైనాలో పర్యటించేందుకు ట్రంప్ సిద్ధ
- అట్టుడుకుతున్న పశ్చిమాసియా యుద్ధం
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి
- ఇజ్రాయెల్, అమెరికా మద్దతు గల గల్ఫ్ దేశాలపై క్షిపణులతో విరుచుకుపడుతున్న ఇరాన్
- చమురు, గ్యాస్ సంక్షోభంతో అల్లాడుతున్న ప్రపంచ దేశాలు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా పర్యటనపై సందిగ్ధం నెలకొంది. ఏప్రిల్‌లో చైనాలో పర్యటించేందుకు ట్రంప్ సిద్ధపడ్డారు. ఇప్పటికే ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే పశ్చిమాసియా యుద్ధం అట్టుడుకుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేస్తున్నాయి.



# సమాజం



మనిషి ఒక సంఘ జీవి
సమాజంతో ముడిపడి ఉంది
నీకు మనిషిగా బ్రతకడానికి
సమాజం అన్నీ ఇచ్చింది
వాళ్ళు నాకు ఏమిచ్చారు?
అమ్మానాన్నలు ఎంతిచ్చారు?
దేవుడు ఏం సహాయం చేశాడు
అంటూ ఒక ముష్టివాడిలా
అన్నింటికీ నిష్టూరపడుతుంటారు.

అసలు నువ్వు ఈ సమాజానికి
ఏమి ఇచ్చారో ఆలోచించుకో!
నువ్వు ఇప్పుడు అనుభవిస్తున్నవన్నీ
ఇంకొకరు నీకు ఇచ్చినవే
వేరొకరు తయారు చేసినవే
చివరికి నువ్వు పీల్చే గాలి
ప్రకృతి ప్రసాదించిన వరం.

నీకు బ్రతుకు తెరువు
నేర్పించేది కూడా ఈ సమాజమే
అని నువ్వు మర్చిపోకు
అసలు నీకు చేతనైతే
సమాజానికి నీ వంతు
సహాయం చెయ్
ఇప్పటికైనా.... ఈ
సమాజం
నాకేమిచ్చింది అనే
మాటలు
నా బ్రతుకు నాదే
ఈసమాజంతో అసలు
నాకేమి పని?
అనే మాటలు మానుకో!

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు. చరవాణి : 9866179385

## శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఆనం



ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అసువులు బాసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆత్మకూరులో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.. ఆర్యవైశ్య ప్రధాన వీధి నుండి ప్రారంభించిన ర్యాలీలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు.. పట్టణంలోని ఆర్యవైశ్య ప్రధాన వీధి నుండి ర్యాలీగా బయలుదేరి సత్రం సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు.. అనంతరం సత్రం సెంటర్ లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ నేతలు స్థానిక ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు..

## అమరజీవిపొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మేయర్... దేవర కొండ సుజాత



**మర్చి 16/(విజ్ఞాన్‌పత్రికప్రతినిధి).** అమర జీవి పొట్టి శ్రీరాములు 125,వ జయంతి ని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత అశోక్ శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగానికి గుర్తింపుగా, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా ఆయన జయంతిని ప్రతీ ఏటా మార్చి నెల 16వ తేదీన ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ చేస్తూ 1952 డిసెంబర్ 15న అమరణ నిరాహార దీక్షతో అమరజీవి అయ్యారని, ఆయన చేసిన త్యాగాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని మేయర్ తెలియజేసారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

# ఆర్డీవో కార్యాలయం వద్ద తాగునీటి వసతి కల్పించాలి : బీఎస్పీ వినతి

**గూడూరు, మార్చి 16 (విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి ).** నెల్లూరు జిల్లా గూడూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం (ఆర్డీవో కార్యాలయం) వద్ద అర్జీదారులకు తాగునీటి వసతి కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు గూడూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గూడూరు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఇన్‌చార్జ్ ఎల్.వి. సుబ్బయ్య, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, పార్టీ నాయకులు గొర్రిపాటి వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వరరాజు తదితరులు ఆర్డీవోను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బీఎస్పీ గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్.వి. సుబ్బయ్య మాట్లాడుతూ గూడూరు ఆర్డీవో కార్యాలయానికి ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తున్నారని తెలిపారు. పేదలు, రైతులు, కార్మికులు, వృద్ధులు, మహిళలు తమ సమస్యలను అధికారులకు తెలియజేయడానికి ఉదయం నుంచే కార్యాలయం వద్దకు వచ్చి గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో కూడా కార్యాలయం వద్ద సరైన తాగునీటి వసతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా కాస్తున్నాయని, వేసవి



కాలంలో ప్రజలకు తాగునీరు అత్యవసరమని యలె. వి.సుబ్బయ్య పేర్కొన్నారు. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నీటి కుండలు శుభ్రంగా లేక దుమ్ము ధూళితో నిండిపోయి ఉండటంతో వాటిలో తాగునీరు అందుబాటులో లేక ప్రజలు దాహంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తాగునీరు లేక ఇబ్బందులు పడటం బాధాకరమని అన్నారు.అలాగే అర్జీదారుల కోసం ఏర్పాటు చేసిన షెల్టర్ కూడా శుభ్రత లేకుండా దుమ్ముతో నిండిపోయి ఉందని, అక్కడ కూర్చునే ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ సమస్యలను చెప్పుకునేందుకు వస్తున్నారని, కనీస సౌకర్యాలైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, బాత్రూం వంటి సదుపాయాలు అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యాలయం వద్ద బాత్రూం సౌకర్యం కూడా అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు గంటల తరబడి అక్కడే ఉండాల్సి రావడంతో ఈ సమస్యలు మరింత తీవ్రంగా మారుతున్నాయని అన్నారు. అందువల్ల వెంటనే తాగునీటి వసతి కల్పించి నీటి కుండల్లో శుభ్రమైన మంచినీరు నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని గౌరవ గూడూరు ఆర్డీవోను కోరినట్లు తెలిపారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన గూడూరు ఆర్డీవో కార్యాలయం వద్ద తాగునీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని తక్షణమే స్పందించిన గూడూరు ఆర్డీవోకు బీఎస్పీ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని యలె. వి సుబ్బయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, పార్టీ నాయకులు గొర్రిపాటి వెంకటేశ్వరులు జి. వెంకటేశ్వరరాజుతో పాటు పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన జీవితాన్ని తెలుగు ప్రజల కోసం త్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి కార్యక్రమం



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** కావలి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా వారి నివాసం వద్ద గల వైఎస్సార్సీపీ కార్యాలయం నందు ఉదయం ఏర్పాటు చేయబడిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు ఈ సందర్భంగా జడ్పిటిసి జంపాణి రాఘవులు, కనుమర్లపూడి వెంకటనారాయణ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు వంటి పలువురు నాయకులు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలను మరియు వారు చేసినటువంటి త్యాగాలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి , కావలి రూరల్ మండలాధ్యక్షులు వాయుల తిరుపతి ,కందుల శ్రీనివాసులు,నాగాచారి,రేమాల గోవింద రెడ్డి,టీచర్ కృష్ణారెడ్డి , కనపర్తి రాజా, పరుసు మాల్యాద్రి, అన్నపూర్ణ శ్రీను, షేక్ పార్ధు,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వైఎస్ఆర్సిపి యూత్ కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## అమరజీవి పొట్టి శ్రీ రాములు 125వ జయంతివేడుకలు



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్ :** మౌనమే ఆయన మంత్రం ప్రశ్నించడమే ఆయన తత్వం తన ప్రాణాన్నే పణంగా పెట్టి. తెలుగు జాతికి అస్తిత్వాన్ని ఇచ్చిన మహోన్నత మైన వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమం కావలి స్వచ్ఛంద సంస్థలగౌరవ అధ్యక్షులు ఖా. బాష ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యనిపుణులు మాజీ మునిసిపల్ చైర్మన్ స్వచ్ఛందసంస్థల ప్రేమాభిమానులు,డాక్టర్‌చీ. ప్రభాకర్ నాయుడు, గౌరవ అతిధిగ హాస్పిటల్ నందు, మొదటిగ, శ్రీ పొట్టి శ్రీ రాములు చిత్ర పటమునకు, పుష్ప మాలను సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, తదుపరి వక్తలు ప్రసశీగిస్తు.. భాషాసంయుక్త రాష్టాలకొరకు, తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు,58 రోజులు,ఆకుంఠిత కఠోరదీక్ష చేసి, ప్రాణ బలిధానంచేసుకున్న, త్యాగమూర్తి,అమరజీవి శ్రీ పొట్టి శ్రీ రాములు నేటి తరానికి స్ఫూర్తి దాయకం, చిరస్మరణ నీయమని,ఆ మహనీయుని మనమందరం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనితెలిపారు. ఆత్యాగశీలి, శ్రీ పొట్టి శ్రీ రాములు జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకముగ, అమరావతి, స్మృతి వనం,ప్రాంగణంలో.. శ్రీ పొట్టి శ్రీ రాములు మెమొరీయల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 58 అడుగుల భారీ గంభీర కాంస్య విగ్రహం 6.8 ఎకరము లోఏర్పాటుచేయడం, చాలా సంతోషదాయకం, హర్ష దాయకం, చారిత్రా త్మక ఘట్టమని,హర్ష ధ్వనుల మధ్యన, హృదయ పూర్వక ధన్యవాదములు తెలియచేశారు. పై కార్యక్రమం లో రత్నమ్మ ఫౌండేషన్ వీఎ, ప్రసాద్ రావు,మీ కోసంసేవా సంస్థ, రాయపాటి దిలీప్ కుమార్, విశ్రాంతఉప తాసీల్దార్, మొఘల్ శిరాజ్ బేగ్,ఖా. మస్తాన్,పూర్ణ చంద్ర రావు, టైమ్ టుహెల్ప్ ట్రస్ట్ నందిపాటి రమేష్,జాగోసంస్థ జమీర్, దీ= చారిటబుల్ ట్రస్ట్ షేక్.రఫీ అహమ్మద్,అభ్యుదయచారిటబుల్ ట్రస్ట్ ా. ఖాదర్ బాష, సామాజిక సేవకులు,మాల కొండారెడ్డి, ఘంటసాలరామ చంద్రయ్య, వీ. నాగరాజు,విజయ్ దేవరకొండ,షమీమ్ బాష,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## "డా" ఏ.పీ.జే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రంజాన్ తోఫా , వృద్ధులకు మహిళలకు, పురుషులకు గత మూడు రోజులుగా పలుచోట్ల నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ రంజాన్ మాసంలో ఎంతో పవిత్రతతో ఒక్కపొద్దు ఉంటున్న నా సోదర సోదరీమణులు కుటుంబాలలో ఆ అల్లా దీవెనలు నిండుగా మనసారా కోరుకుంటూ మరి ఈ కార్యక్రమంలో నాతో సహకరించిన నా తోటి స్నేహితులకు మరియు నా ట్రస్ట్ మెంబర్లకు, వాలంటీర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాస్ అద్యక్షులు సురేంద్రబాబు, అడ్వకేట్ నారాయణ, షేక్. చాన్ భాష , షేక్ .సయ్యద్ భాషలు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి వేమిరెడ్డి దంపతుల నివాళి





**కోవూరు /ఢిల్లీ /విజ్ఞాన్ )** ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నెల్లూరు పార్లమెంటు సభ్యుల వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు నివాళులు అర్పించారు. సోమవారం ఢిల్లీలోని తమ నివాసంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ద్వారా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఎంతోమందికి ఆదర్శప్రాయులని, నేటి యువతకు ఆయన జీవితం ఒక పాఠం అన్నారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

# సేవే పరమార్ధం గా శివాజీ యూత్ ఫౌండేషన్



**కోవూరు /మార్చి విజ్ఞాన్ ).** సేవే పరమార్థం గా ఎన్నో ప్రజా సేవా కార్యక్రమం లను చేపట్టి ప్రజా మన్నలను పొందుతున్న శివాజీ యూత్ ఫౌండేషన్ ను ప్రశంస చిస్తున్నారు. ఈ సందర్భంగా కంటి చూపు మంద గించిన బాధితులకు అరవింద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యం తో కంటి ఆపరేషనలను చేయించడము జరిగింది. మరో రెండో బ్యాచ్ బాధితులకు కూడ ఆపరేషన్ లను చేయించేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఫౌండేషన్ అధినేత భాస్కర్ నాయుడు అన్నారు.సహకరించిన వైద్యనిపుణులు కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి లోకేష్ ప్రత్యేక నిధులు కేటాయించిఒప్పిచర్ల సీ.సీరోడ్డునుపరిశీలించిన: ఎమ్మెల్యేజూలకంటి



**విజ్ఞాన్ పత్రిక మణికుమార్ కారంపూడి మార్చి :17 )** కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో నియోజకవర్గంలోనే అతి పొడవైన, భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఎస్ పేట సి.సి రోడ్డును సోమవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రూ. కోటి, 10 లక్షలతో నిర్మిస్తున్న ఈ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తకుండా ఎంతో కచ్చితత్వంతో నిర్మించాలని అధికారులు, గుత్తేదారును ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒప్పిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి, 10వ తరగతిలో రాష్ట్రంలోని ప్రధమ స్థానం మార్కులు సాధించిన విద్యార్థిని పావని చంద్రిక కోరిక మేరకు మంత్రి లోకేష్ ప్రత్యేక నిధులు కేటాయించి, ఈ రోడ్డును నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామంలో ఈ రోడ్డు నిర్మాణంతో మూడు దశాబ్దాల ప్రజల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చినట్లయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**విజ్ఞాన్ పత్రిక మణికుమార్ కారంపూడి మార్చి :17** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కారంపూడిలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మసీదును సందర్శించిన ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి శాంతి, సామరస్యాలు నెలకొనాలని ప్రార్థించారు. అనంతరం మదర్సాలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా బట్టలను పంపిణీ చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన, వారికి స్వయంగా భోజనం వడ్డించి సోదరభావాన్ని చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సేవా భావం, సామరస్యానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టజీవిలు అండగా ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుంది

-కార్మికులను దోసుకోవడానికే 10 గంటలు పనిదినాలు పెంపు
-మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేసే వరకు పోరాటం ఆగదు
-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు
-మోదీ కార్మిక ద్రోహి : మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణ న్

**రాజమండ్రి, మార్చి 16:** పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కష్టజీవులు కు అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు . సోమవారం సాయంత్రం 4 .30 గంటలకు స్థానిక సుబ్రహ్మణ్యం మైదానం లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 6 వ మహాసభలు సందర్భంగా బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . అంతక ముందు స్థానిక మున్సిపల్ స్టేడియం నుండి మున్సిపల్ కార్మిక మహా ప్రదర్శన వేలాదిగా ప్రారంభై తడితోట సెంటర్, బైపాస్ రోడ్డు, దేవీచౌక్, గోకవరం బస్ స్టాండ్ మీదుగా సుబ్రమణ్య మైదానం కు చేరుకుంది దారిపొడవునా దిక్కులు పిక్కటిల్లేలా కార్మికులు నినాదాలు ఇచ్చారు ఈ బహిరంగ సభకు యూనియన్ అధ్యక్షులు అసుల రంగనాయకులు అధ్యక్షత వహించారు. ముందుగా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఎం రాదాకృష్ణన్ మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ వ్యక్తులకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, దీనివల్ల యావత్ కార్మిక రంగానికి తీవ్రం నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. నేటి మున్సిపల్ కార్మికులు ఆత్మగౌరంతో బతుకుతున్నారంటే ఆది ఒక్క ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే అని ఆయన అన్నారు. సమ్మెలు చేయడం ద్వారానే మున్సిపల్ కార్మికులకు జీతాలు పెరిగాయని, కొన్ని హక్కులు సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల హక్కులను కాల రాస్తే సహించేదే లేదని ఆయన అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శ జి ఈశ్వరయ్య మాట్లాడుతూ 24 గంటల్లో 8 గంటలు పని చేయడానికి,8 గంటలకు పడుకోడానికి, మనిషి అవసరాలు తీర్చుకోడానికి ఉంటే కానీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆ సమయాన్ని ఎనిమిది గంటలు పని చేయించుకోండి కార్మికుల సేవలు దోచుకోవడానికి కొన్ని గంటలు పెంచుతున్నారని చెప్పడం దారుణం అన్నారు . మోదీ, చంద్రబాబు కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ నరేంద్ర మోడీ ఎవరి కోసం పని చేస్తున్నరో అర్థం అవుతుందని అన్నారు ఏ కార్పొరేటర్ కోసం పని చేస్తున్నావ్ కార్మిక వర్గంగా ఉన్నారు ఏమాత్రం కూడా పట్టించుకోకుండా ఈ దేశంలో ఉన్నటువంటి పెద్ద పెద్ద కార్పొరేట్ వారి ప్రయోజనాలు కోసం ఈరోజు దేశంలో మోడీ పనిచేస్తున్నారురా అన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకి గిఫ్ట్ గా మహిళపై భారం మోపెందుకే గ్యాస్ ధరలను అమాంతంగా పెంచారని, వంటగ్యాసు పై 60 రూపాయలు, కమర్షియల్ గ్యాస్ బండపై 115 రూపాయలు పెంచడం దుర్మార్గమన్నారు. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండగల్లో గ్యాస్ ధర పెంచి గిఫ్ట్ ఇచ్చిన మోడీకి 2029 ఎన్నికల్లో రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎన్నికల ముందు ప్రజలకి ఇచ్చిన హామీలు మోడీ మరిచిపోయిన వచ్చే ఎన్నికల్లో మాత్రం మోడీకి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి కూడా రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం మాత్రం ప్రజలు మరిచిపోరన్నారు. ఆంధ్రలో గ్యాస్ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్న కూడా ధరలు పెంచి ఆదానీ అంబానీలకు కార్పొరేటర్ వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్యాస్ ధరలు పెంచడం అంటే సామాన్య ప్రజలపై భారం మోపడమేనని, పెంచిన గ్యాస్ ధర తక్షణమే తగ్గించాలని సిపిఐ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడి రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారిందని విమర్శించారు. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయిందని ఆయన అన్నారు. అదాని ఫైల్స్ ఎక్కడ బయట పడతాయో అని భయపడి మోడీ దేశ భవిష్యత్తుని ట్రంప్ కాళ్ళ దగ్గర పెట్టేసారని ఏద్దేవా చేశారు. నేడు ఆ భారాన్ని ప్రజలపై నెట్టడం ఘోరమని ఇప్పటికే నిత్యవసరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు ములిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చందంగా ఉందన్నారు. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్ కర్రీ తదితర ఆహార ధరలు కూడా పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును తక్షణమే ఉపసంహరించుకోపోతే ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని గద్దెనెక్కిన లోకేష్ బాబు మాట మార్చి ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని కుట్ర పన్నుతున్నారని ఆయన విమర్శించారు. మున్సిపల్ కార్మికులను ఇప్పుడే శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని, ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఉద్యోగ భద్రత కరువు అవుతుందని, సక్రమంగా జీతాలు మంజూరు చేయకుండా అరాకొర జీతాలు మంజూరు చేస్తా చేయరని, పని భారం పెంచుతూకార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తారని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన అన్నార. ఈ బహిరంగ సభలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు, ఏఐటీయూసీ నాయకులు ఏసు రత్నం పోరుమామిళ్ల సుబ్బారాయుడు, తులసేంద్ర, నెక్కంటి సుబ్బారావు కిర్ల కృష్ణ రావు తాటిపాక మధు రేఖ భాస్కరావు ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్, ఏఐటీయూసీ తూర్పు గోదావరి జిల్లా కన్వీనర్ కె రాంబాబు, యూనియన్ రాష్ట్ర నేతలు కోటి దాస్ , రాజేష్ గౌడ్ కె మల్లేశ్వరరావు సత్యనారాయణ, దొరస్వామి, భజంత్రీ శ్రీనువాస్, కామేష్, జిల్లా నాయకులు రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, డి దుర్గమ్మ, కాకి శారాధ తదితరులు పాల్గొన్నారు




## రైతన్నా - మీకోసం వారోత్సవాలలో భాగంగా చెన్నూరు లో పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కరపత్రం అందించిన ఎమ్మెల్యే- డాక్టర్ పాశం సునీల్ కుమార్

**నెల్లూరు, చెన్నూరు మార్చి -16 (మీవార్త ప్రతినిధి) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, చెన్నూరు గ్రామానికి సోమవారం నాడు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లశిరి శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నెలబల్లి భాస్కర్ రెడ్డి, టిడిపి గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు ల ఆధ్వర్యంలో.... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎమ్మెల్యే ని శాలువాలు, గజమాలతో ఘనంగా సత్కరించి, భారీగా బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు, అనంతరం మహిళలు మంగళ హారతులు ఇచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న.. రైతన్నా – మీకోసం వారోత్సవాలలో భాగంగా.... అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా నగదు తీసుకున్న రైతుల ఇంటి వద్దకు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్వయంగా వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి రైతులకు కరపత్రం అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు చెప్పిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. చెన్నూరు గ్రామంలోని నాయకులు స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను తెలియజేశారని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ కార్యక్రమం విజయవంతం అయిందని రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 20వేల రూపాయలు నగదును రైతులు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అదేవిధంగా తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ... చెన్నూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తే చెన్నూరు చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేని కోరారు, చెన్నూరు అరుంధతి వాడలో 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. చెన్నూరు గ్రామంలో మిగిలి ఉన్న కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల పనులను ఎమ్మెల్యే సహకారంతో త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న వైయస్సార్ ఎల్లశిరి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ గా ప్రజలకు అందించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రతి ఒక్కరికి సకాలంలో ప్రభుత్వ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ నెలబల్లి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లసరి శ్రీనివాసరెడ్డి, 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, డివిఎంసి సభ్యులు ఏసుపాక పెంచలయ్య, అబ్దుల్ రహీం, శ్రీకాంత్ రెడ్డి, మట్టం మురళి, చెన్నూరునీటి సంఘం అధ్యక్షులు హేమ కుమార్ రెడ్డి, మల్లి శ్యామల, కుందకూరు మౌనిక వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, వెటర్నరీ వైద్య సిబ్బంది, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కావలి శాసనసభ్యుడు కావ్య ఆదేశాల మేరకు కావలి లో జాబ్ మేళా : కావలి ఎంపీడీవో



**కావలి : విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** కావలి శాసనసభ్యుడు కావ్య ఆదేశాల మేరకు కావలి లో జాబ్ మేళా నిర్వహించామని కావలి ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కావలిలో నిరుద్యోగుల సమస్యలు లేకుండా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావున ఎంపీడీవో కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో కంపెనీ, సోలార్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. 357 అప్లికేషన్ నిరుద్యోగులను స్వీకరించామని త్వరలో వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అని తెలిపారు.

## అమరజీవికి "భారతరత్న" ఇవ్వటమే నిజమైన "నివాళి"

- డాక్టర్ పాదర్తి నాగరాజు

**నెల్లూరు విజ్ఞాన్ దిన పత్రిక రిపోర్టర్ :** అమరజీవి పొట్టి శ్రీరాములుకు"భారతరత్న" అవార్డు ప్రకటించడమే నిజమైన నివాళి అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు,కావలి ఆర్య వైశ్య సంఘం నాయకులు డాక్టర్ పాదర్తి నాగరాజు అన్నారు. తెలుగుజాతి గుర్తింపు కోసం, తెలుగువారికి ప్రత్యే రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని డాక్టర్ పాదర్తి నాగరాజు కొనియాడారు. నేటి తరానికి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలియజెప్పాలి, మార్పు కోసం ప్రాణాలను సైతం వదిలివేసిన మహానుభావుల జీవితం గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది నెరవేరాలంటే పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ప్రకటించడమే మార్గమని డాక్టర్ పాదర్తి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు అందరూ పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డు ప్రకటించమని దేశ ప్రధాని నరేంద్ర మోడీని అభ్యర్థించాలని డాక్టర్ పాదర్తి నాగరాజు కోరారు. ఈ రోజు అమరజీవిపొట్టి శ్రీరాములు జయంతి



మహోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహం ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం,ఆంధ్ర రాష్ట్ర అవతరణకై తన ప్రాణాన్ని పణంగా పెట్టిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు125 వ జయంతిని పురస్కరిం చుకుని.. అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల స్థలంలో సర్వాంగ సుందరంగా నిర్మించిన 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ జరగడం ఆయనకి దక్కిన గౌరవంగా భావిస్తాం.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్ డా.పాదర్తి నాగరాజు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ముస్లింల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..!



**విజ్ఞాన్ పత్రిక మణికుమార్ కారంపూడి మార్చి :17** ముస్లింల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని వినుకొండ రోడ్డులో ఉన్న మర్కజ్ మసీద్ నందు పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఆయన అందజేశారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆయన స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి అలసత్వం పై కలెక్టర్ కు పిర్యాదు.

-బిజెపై ఏం నేత అద్దంకి కార్తీక్,.



**కోవూరు /విడవలూరు మార్చి విజ్ఞాన్ ).** కంచరపాలెం లో సిదిలావస్థలో ఉన్న సామాజిక వికాస భవనం గురించి ఉన్నత అధికారులు ఆదేశించిన ప్పటికీ ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి నిమ్మకు నీరె త్తి నట్లు ఉన్నారని స్థానిక బీజే ఏం నేత అద్దంకి కార్తీక్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగింది. గ్రామంలో వికాసభవనము తో ఎన్నో ప్రజలకు ఉపాయేగాలు ఉన్నాయని ఈ స్థానములో నూతన వికాస సామాజిక భవనం కొత్తగా నిర్మించాలని అన్నారు. ఈ అంశముపై గతములో ఉన్నత అధికారులకు తాను పిర్యాదు చేసి న అనంతరం స్పందించి నా, కానీ ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి అలసత్వము వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటి అయిన, చర్యలు తీసుకొని కొత్త భవనం కొరకు మంజూరు కు ప్రతి పాదనలను ప్రభుత్వం కు స్థానిక పంచాయతీ అధికారులు పంపాలని కోరారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buldings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.